ప్రజాశక్తి

సోమవారం 20 ఫిబ్రవరి 2023 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా





కన్నుల పండువగా రథోత్సవం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా కెనాల్ రోడ్డులో ఆదివారం సాయంత్రం శ్రీ గంగా పార్వతి సమేత మల్లేశ్వర స్వామివార్ల రథోత్సవం వైభవోపేతంగా, కన్నుల పండువగా జరిగింది. మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభమైన ఈ రథోత్సవం శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయం నుండి మంగళ వాయిద్యాలు, మేళతాళాలతో ఊరేగింపుగా బయలుదేరింది. కనకదుర్గానగర్ ద్వారా పాత శివాలయం, కెనాల్ రోడ్డు మీదుగా రథం సెంటరుకు చేరుకుంది. అనంతరం ఉత్సవమూర్తులను కనకదుర్గానగర్ మీదుగా శ్రీ మల్లేశ్వరస్వామి వారి ఆలయానికి ఊరేగింపుగా తీసుకొచ్చారు. శ్రీ కన్యకాపరమేశ్వరి అన్నసత్రం కమిటీ అధ్యక్షులు బచ్చు వెంకట లక్ష్మీ వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి బయన శ్రీ రాజేష్ ఆధ్వర్యంలో రథాన్ని తీర్చిదిద్దారు. ఇంద్రకీలాద్రి నుండి శ్రీ దుర్గామల్లేశ్వరుల ఉత్సవ విగ్రహాలను తీసుకొచ్చి పాత శివాలయంలోని శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి, శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వార్లతోపాటు బుద్ధావారి గుడిలోని శ్రీ గంగా పార్వతీ సమేత వసంత మల్లిఖార్జున స్వామి వార్లను కలుపుకుని ప్రత్యేక రథంపై ఉంచి ఊరేగించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, కోలాటం నడుమ ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాదశర్మ, వైదిక (మిగతా 6లో)



కెనాల్ రోడ్డులో రథోత్సవం దృశ్యం; అంతర్‌చిత్రంలో పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా, ఎంఎల్‌ఎ వెలంపల్లి, దుర్గగుడి ఇఒ భ్రమరాంబ, చైర్మన్ కర్నాటి తదితరులు

నేడు 'అదానీ కుంభకోణం - ప్రజల సంపదకు ముప్పు'పై సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ : "అదానీ కుంభకోణం – ప్రజల సంపదకు ముప్పు" అంశంపై సోమవారం ఉదయం 10.30 గంటలకు విజయవాడ రాఘవయ్యపార్కు సమీపంలోని బాలోత్సవ భవనం 2వ అంతస్థు (ఎంబి విజ్ఞాన కేంద్రం పక్కన) జరుగుతుంది. ఈ సదస్సులో పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, మాజీ ఎంఎల్‌సి ఎం.వి.ఎస్.శర్మ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొంటారు.

ప్రశాంతంగా ఎస్‌ఐ పరీక్షలు

ప్రజాశక్తి - విజయవాడ, మచిలీపట్నం అర్బన్ : ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు (ఎపిఎల్‌ఎల్‌పిఆర్‌బి) ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్‌ఐ) ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా 26 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షకు సుమారుగా 86 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. విజయవాడ నగరంలో ఏర్పాటు చేసిన పలు పరీక్షా కేంద్రాలను ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా పర్యవేక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. బందోబస్తులో ఉన్న అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. బందోబస్తు ఏర్పాట్లు ఎలో ఉన్నాయో కొంత మంది అభ్యర్థులను (మిగతా 6లో)



విజయవాడలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా సిపి కాంతి రాణా టాటా, డిసిపిలు విశాల్ గున్ని, శ్రీనివాస్ తదితరులు

బుక్‌స్టాల్‌లో పుస్తకాలను పరిశీలిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



జ్ఞాన సంపదకు ఏకైక మార్గం పుస్తక పఠనమే

- సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నాగరాణి
- ముగిసిన విజయవాడ పుస్తక ప్రదర్శన

వార్తలు మెయిన్, టాబ్లాయిడ్ 8వ పేజీల్లో

నేటి నుంచి ప్రయోగ పరీక్షలు

- 36 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు
- ప్రజాశక్తితో ఆర్‌ఐఒ పి.రవికుమార్

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఇంటర్మీడియల్ రీజనల్ ఆఫీసర్ పి.రవికుమార్ చెప్పారు. నాన్ జంబ్లింగ్ విధానంలో విద్యార్థులకు ఆయా కళాశాలల్లోనే ప్రయోగ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు తీసుకున్న చర్యల గురించి ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.





ప్రశ్న : ప్రయోగపరీక్షలు ఎలా నిర్వహిస్తున్నారు ?


నాన్ జంబ్లింగ్ పద్ధతిలో నిర్వహిస్తున్నాం. విద్యార్థులు ఎక్కడ చదువుతున్నారో ఆ కళాశాలలోనే ప్రయోగ పరీక్షలకు హాజరు కావాలి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రయోగ పరీక్షలు నిర్వహించనున్నాం. వత్తి విద్య కోర్సుల విద్యార్థులకు ఉమ్మడి కృష్ణాజిల్లాలో 36 సెంటర్లు ఏర్పాటు చేశాం. సోమవారం నుంచి మార్చి 7వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయి. ఎంపిసి, బైపిసి గ్రూపు విద్యార్థులకు ఈనెల 26 నుంచి మార్చి 7వ తేదీ వరకు జరుగుతాయి. ఉమ్మడి కష్ణాజిల్లాలో కష్ణా-1 పరిధిలో 103 పరీక్షా కేంద్రాలు, కష్ణా-2 పరిధిలో 83 కేంద్రాలు ఏర్పాటు చేశాం.

ప్రశ్న : ఎంత మంది విద్యార్థులు హాజరు కానున్నారు ?

వత్తి విద్యా కోర్సులకు సంబంధించి మొదటి, ద్వితీయ సంవత్సరాలకు 3,572 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. కష్ణా-1 పరిధిలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 376 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 399 మంది, కష్ణా-2 పరిధిలో మొదటి సంవత్సరం విద్యార్థులు 1,427 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 1,370 మంది హాజరుకానున్నారు. సాధారణ కోర్సులకు సంబంధించి మొత్తం 41,389 మంది విద్యార్థులు పరీక్షలకు (మిగతా 6లో)

వైభవంగా శివపార్వతుల కల్యాణం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం రాత్రి శ్రీ అయ్యప్ప సేవా సమితి వారి ఆధ్వర్యంలో శివ పార్వతుల కల్యాణ మహోత్సవం జరిగింది. ముందుగా స్వామి వారిని శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నుండి పెండ్లి కుమారుడిగా, అమ్మవారిని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం నుండి మేళా తాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఆలపాటి కాంప్లెక్స్ వద్ద ఎదురు కోల నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన కాకాని నాగేశ్వరరావు, కోయ కార్తీక్ దంపతులు పీటలపై కూర్చుని సంప్రదాయ బద్ధంగా కల్యాణం జరిపారు. ఈ సందర్భంగా విజయవాడ క చెందిన కోరుకొండ రోహిణి నిర్వహించిన కూచిపూడి నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది. శ్రీ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలోకల్యాణానికి వచ్చిన పలువురు మహిళలకు లాటరీ ద్వారా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు వాసిరెడ్డి బెనర్జీ, కార్యదర్శి చింతల వెంకటసీతారామయ్య, వేగినేటి గోపాలకృష్ణమూర్తి, కాకాని స్రవంతి, కాకాని పద్మ, కాకాని హరి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** మండలంలోని దాములూరు కూడలి శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ఈవో వాసిరెడ్డి గోపాల్, ఆలయ కమిటీ చైర్మన్ కనగాల వెంకటేశ్వరావు పర్యవేక్షణలో పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి కల్యాణం నిర్వహించారు. లింగోద్భవ సమయంలో మునేటి తీరాన వేంచేసి ఉన్న శ్రీ విజ్ఞాన నందీశ్వర మహాలింగేశ్వర స్వామి ఆలయం, పల్లగిరి గట్టుపై భవాని శంకర్ స్వామి ఆలయంలో రుద్రాభిషేకాలు, పూజలు జరిగాయి. ఆలయాల వద్ద అన్నసంతర్పణ నిర్వహించారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** మండలంలోని కె అగ్రహారం గ్రామంలో పాలేరు ఒడ్డున వేంచేసి ఉన్న శ్రీ పార్వతీ సహిత ఓం కారేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కార్యనిర్వహణాధికారి నాగరాజు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. అంతకుముందు గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం శ్రీ పార్వతీ సహిత ఓం కారేశ్వర స్వామి దేవాలయంలో మార్తి రామకృష్ణశాస్త్రి దంపతులు, చంద్రశేఖర్ దంపతులు, భోగిరెడ్డి విజయకృష్ణమూర్తి దంపతులు స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించారు. తిరుమలగిరి గ్రామంలోని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ మల్లేశ్వర భ్రమరాంబల కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పసుపులేటి రాధాసుబ్రమన్యేశ్వరరావు, ధర్మకర్తలు పనంగంటి శ్రీనివాసరావు, తుమ్మడపు పార్వతి పాల్గొన్నారు. ఆదివారం శ్రీ మల్లేశ్వర స్వామి వారికి గ్రామోత్సవం నిర్వహించినట్లు కార్యనిర్వహనాధికారి డి.శ్రీరామవరప్రసాదరావు తెలిపారు. **ప్రజాశక్తి-వన్‌టౌన్:** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శ్రీ గంగా పార్వతీ (దుర్గ) సమేత మల్లేశ్వర స్వామి వార్ల దివ్య లీలా కల్యాణోత్సవం పెద్దరాజగోపురం ఎదురుగా ఉన్న ధర్మపథం వేదిక వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడ రూరల్:** రామవరప్పాడులో వేంచేసి ఉన్న శ్రీ వెంకమ్మ పేరంటాలు అమ్మ వారి దేవస్థానంలో ఉప ఆలయం శ్రీ గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా ఆదివారం శాంతి కళ్యాణం ఘనంగా జరిగింది. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. ఏర్పాట్లను ధర్మకర్తల మండలి అధ్యక్షులు భాను, ఇఒ లోకేశ్వరి పర్యవేక్షించారు.







కోనాయపాలెంలో గొర్రెపొటేళ్ల పోటీలు

ప్రజాశక్తి-నందిగామ: శివ రాత్రి సందర్భంగా కోనాయపాలెం గ్రామంలో ఆదివారం గొర్రెపొటేళ్ల పోటీలు రసవత్తరంగా జరిగామి. కృష్ణా, గుంటూరు జిల్లాల నుండి గొర్రెపొటేళ్లు తరలివచ్చాయి. నందిగామ మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రాంబాబు పాల్గొన్నారు.

నందిగామలో భూ ప్రకంపనలు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ, కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో ఆదివారం తెల్లవారు జామున మూడు సెకన్లు భూమి కంపించడంతో ప్రజలు పరుగులు తీశారు. పులిచింతల ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాలలో కూడా భూమి కంపించింది. గతంలో కూడా నందిగామ పరిసర ప్రాంతాలలో భూమి కంపించింది. అక్రమంగా బహుళ అంతస్తులు, తవ్వకాలు తదితర వాటి వల్ల భూమిలో ఒత్తిడులు జరిగి భూ కంపించటం జరుగుతుందని భూ గర్భ గనుల శాఖ జియాలజిస్టులు పేర్కొంటున్నారు.

మలేరియా పరీక్షలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ఒకటో వార్డు ఆటోనగర్‌లోని ఆమోదా ఇండస్ట్రీస్ పరిధిలో నివాసముంటున్న పలువురికి ఆదివారం



మలేరియా పరీక్షలు నిర్వహించారు. డిఎంహెచ్ఓ డాక్టర్ సుహాసిని, డిఎంఓ డా. మోతీబాబు, మెడికల్ ఆఫీసర్ డా. నోముల అనిల్‌కుమార్‌ల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో 12 మందికి మలేరియా పరీక్షలు నిర్వహించగా అందరికీ నెగిటివ్ వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాణి, డాక్టర్ షలీనా, బుచవరం తదితరులు పాల్గొన్నారు.

ప్రవళికకు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పవర్ లిఫ్టింగ్‌లో జాతీయ అవార్డు గ్రహీత పోతన ప్రవల్లిక జమ్ము కాశ్మీర్ టూర్‌కు వెళ్తున్న తరుణంలో శ్రీ కృష్ణదేవరాయ కాపు సేవా



సమితి రూ.20 ఆర్థిక సాయం ఆదివారం అందజేసింది. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు ఎలమంచి రాజేంద్ర, కార్యదర్శి ముత్యాల శేషు, కోశాధికారి కామిశెట్టి అమర్నాథ్, ఉపాధ్యక్షులు సలాది సూరిబాబు, కొట్టే మనోహర్, గౌరవాధ్యక్షులు గోగుశెట్టి మహేష్, గౌరవ సలహాదారులు పసుపులేటి సత్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వస్త్రాలు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు సోదరుని



వివాహం సందర్భంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు, సిబ్బందికి ఆదివారం నూతన వస్త్రాలను ఎమ్మెల్యే సామినేని ఉదయభాను చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి జీవితం ఆదర్శనీయం : వెలంపల్లి



ప్రజాశక్తి-వన్‌టౌన్: భరతమాతకు ఛత్రపతి శివాజీ మహరాజ్ చేసిన సేవలు ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు కొనియాడారు. ఆదివారం వన్‌టౌన్‌లోని శ్రీ బ్రహ్మచారి బావాజీమఠం వద్ద మరాఠా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతు మహిళలకు ఎంతో గౌరవం ఇచ్చిన ఛత్రపతి శివాజీ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రతి మహిళనూ తల్లిగా భావించిన శివాజీ శత్రువులకు కూడా ఆదర్శప్రాయుడయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌భోన్స్లే, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు పోతిన వరప్రకాష్, చల్లంరాజు సత్రం డైరక్టర్ పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), తణుకు శంకరనాయుడు, రాంబాబు, కనకదుర్గా జ్యువెలరీ అధినేత కార్తీక్ పాల్గొన్నారు.



జెవివి ఆధ్వర్యంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి-తిరువూరు: జెవివి ఆధ్వర్యంలో స్థానిక నాగార్జున ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 1100 మందికి వైద్యులు వి.రవీంద్ర, సత్యతేజ, లక్ష్మణరావు, బిందు వైద్య పరీక్షలు నిర్వహించారు. క్రమం తప్పకుండా శారీరక శ్రమ వంటి విషయాల పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవాహినీ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు, జెవివి సభ్యులు పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-వన్‌టౌన్: జనసేన పార్టీ మూడో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు వేగవంతం అయ్యిందని జనసేన విజయవాడ అధ్యక్షులు పోతిన మహేష్ చెప్పారు. ఆదివారం ఒక్క రోజునే పశ్చిమ నియోజకవర్గంలోని 22 డివిషన్లలో 14 డివిజన్లలో స్వచ్ఛందంగా సభ్యత్వాలు నమోదు చేస్తున్నారని, ప్రజల వద్ద నుంచి మంచి స్పందన లభిస్తుందని ఆయన అన్నారు. ఐదు వేల నుంచి ఏడు వేల క్రియాశీలక సభ్యత్వాలు నమోదు లక్ష్యంగా పని చేస్తున్నామని మహేష్ తెలిపారు.

జిఒ 1ని తక్షణమే రద్దు చేయాలి : పోతిన

ప్రజాశక్తి-వన్‌టౌన్: జిఒ 1ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేసుకోవాలని జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ డిమాండ్ చేశారు. నగరంలోని ఎంవిబికెలో పౌర హక్కుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ జిఒ 1 సిఎం జగన్ నియంతత్వ పోకడలకు నిదర్శనమన్నారు. జగన్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతప్తి ఉన్నందున ప్రతిపక్షాల పార్టీల గొంతు నొక్కేందుకే ఈ జిఒ జారీ చేశారని విమర్శించారు. జీవోను రద్దు చేసేంత వరకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.

తారకరత్నకు నివాళి

ప్రజాశక్తి-కంచికచర్ల: సినీ నటుడు, టిడిపి నాయకుడు నందమూరి తారకరత్న మతి టిడిపికి తీరని లోటని పలువురు నివాళులర్పించారు. కంచికచర్ల టిడిపి కార్యాలయంలో ఆదివారం తారకరత్న చిత్రపటానికి మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుత్తా ఓంకార్, వేమా వెంకట్రావు, బాజీ, ఫణి, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడ రూరల్:** గొల్లపూడి వన్ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి అధ్యక్షుడు నర్రా వాసు తారకరత్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూతులపాటి వెంకటేశ్వరరావు (నారద), ఇరుగులపాటి దిలీప్ కుమార్, రంగినేని నరేంద్రబాబు, ధారావత్ శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వన్‌టౌన్:** తారకరత్న మృతికి చింతిస్తూ పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మాట్లాడుతూ టిడిపిలో మంచి భవిష్యత్ ఉన్న యువనాయకుడైన తారకరత్న ఆకస్మిక మరణం ఎంతో బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు కాండ్రేగుల రవీంద్ర, సాదరబోయిన ఏడుకొండలు, ఉమ్మడి వెంకటేశ్వరరావు, గణపా రాము, చీపుళ్ల వెంకటేశ్వరరావు, దవులూరి బాబురావు,



గుణపర్తి జగదీష్, పిళ్ళా సాయి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** నందిగామ టిడిపి కార్యాలయంలో తారకరత్న చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ తారకరత్న లేని లోటు ఆయన కుటుంబ సభ్యలకు, టిడిపి శ్రేణులందరికీ తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో కనపర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నెట్టెం రఘురాం, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద తారకరత్నకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ సాయి ప్రసాద్, మైనేని రాధాకృష్ణ, కన్నెబొయిన రామలక్ష్మి, మాజీ యార్డ్ చైర్మెన్ గింజుపల్లి రమేశ్, రైతు కమిటీ అధ్యక్షులు కానూరి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.





ప్రమాదకరంగా అప్రోచ్ రోడ్

• వాహనదారులకు ఇబ్బందులు

ప్రజాశక్తి-ఘంటసాల : అవనిగడ్డ నియోజకవర్గం ఘంటసాల గ్రామశివారు మల్లాయి-చిట్టూరు వెళ్లే రహదారిలో నిర్మించిన వంతెనకు అనుకుని ఉన్న రహదారి కుంగి ప్రమాదకరంగా మారింది. గత కొన్ని నెలలుగా ఈ రహదారి కుంగి ప్రమాదకరంగా మారటంతో వాహనదారులు ఒక పక్క నుంచి ద్విచక్ర వాహనాలను నడుపుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన వారు ఎవరో కుంగిన ప్రాంతంలో మెటీరియల్ పోశారు. వారు ఆలోచించింది మంచిదే అయినప్పటికీ ఇటుక రాయి, నాపరాయి ముక్కలు పోసి వాటిని చదును చేయకపోవటంతో వాహనదారులు ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని లబోదిబోమం టున్నారు. రాత్రి వేళ ఆదమరించి ఎవరైనా వంతెన దిగితే ప్రమాదాల బారిన పడటం ఖచ్చితంగా జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పగటి వేళలోనే వాహనదారులు ఈ మెటీరియల్ మీదుగా వెళ్లటానికే అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళ ఎవరైనా ఆదమరిచి ప్రయాణిస్తే పక్కనే ఉన్న కల్వర్టును ఢీకొట్టి కిందకు పడిపోతారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్బి అధికారులు



స్పందించి ప్రమాదాలకు నెలవుగా మారిన వంతెన అప్రోచ్ రహదారిని పరిశీలించి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి ప్రయాణానికి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



సాయం అందజేత

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల పరిధిలోని పెదప్రోలు సొసైటీలో సభ్యత్వం ఉన్న కొణతం సీతమ్మ మరణించింది. సీతమ్మకు పెదప్రోలు సొసైటీలో సభ్యత్వం ఉంది. పిఎసిఎస్ చైర్ పర్సన్ ఆది రాంబాబు ఆదివారం మతురాలు సీతమ్మ కుమారుడు వెంకట దుర్గారావుకు పదివేల నగదును అందజేశారు. సహకార సంఘం కార్యదర్శి మార్గాని నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో త్రిసభ్య కమిటీ సభ్యులు కొల్లూరి రాజు కందుల నాగభూషణంలు పాల్గొన్నారు. సభ్యత్వం ఉండి మరణించిన కుటుంబ సభ్యులకు ఐదు వేలు ఇస్తుండగా, కష్ణా జిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు కషితో పదివేలకు పెంచిన విషయం విదితమే.

2న మహాధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-సింగ్‌నగర్ : ప్రకాష్ నగర్ లో టిడ్కో, జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు వెంటనే ఇల్లు కేటాయించాలని సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు ఇవ్వాలని కోరుతూ సంతకాలు సేకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవానికి సొంత ఇంటి కల నెరవేరాలని లక్ష్యంతో గత ప్రభుత్వం టిడ్కో ద్వారా ఇల్లు కేటాయిస్తామని లబ్ధిదారుల నుండి 25000, 50,000, లక్ష రూపాయలు, కట్టించుకున్నా రన్నారు. అప్పు చేసి డిపాజిట్లు కట్టిన వారికి ఇటు ఇళ్లు రాక ,అటు వడ్డీల చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే 2019 ఎన్నికల సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ఇల్లు లేని వారికి ఒక్క రూపాయి కూడా కట్టించుకోకుండా ఇల్లు కేటాయిస్తామని చెప్పారనీ, అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు దాటినా నేటికీ ఇల్లు కేటాయించలేదన్నారు. దీనికి నిరసనగా మార్చి రెండో తేదీన మహాధర్నాను కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు కె.వి. భాస్కరరావు, పంచదార్ల దుర్గాంబ పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న దృశ్యం

నిత్యన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవిలో కొలువుతీరిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి నిత్య అన్నదాన పథకానికి మచిలీపట్నంకు చెందిన భక్తులు విరాళాన్ని అందించారు. మచిలీపట్నం గొడుగు పేటకు చెందిన కొల్లిపర నాగ వెంకట శ్రీకాంత్, లక్ష్మీ సుస్మిత దంపతులు ఆలయ సూపర్నెండెంట్ బొప్పన సత్యనారాయణకు రూ. ఒక లక్ష యాభై మూడు వేల రూపాయలను ఆదివారం ఆలయ ఆవరణలో అందజేశారు. అన్నదానానికి విరాళం అందించిన దాత కుటుంబ సభ్యులను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు.

కొండలమ్మ ఆలయంలో రద్దీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరంలోని శ్రీ కొండలమ్మ అమ్మవారిని ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసు కున్నారు. సుమారు 800 మంది భక్తులు అమ్మ వారికి పాల పొంగళ్ళు సమర్పించి మొక్కు బళ్ళు తీర్చుకున్నారు. భక్తులకు ఇటువంటి అసౌకర్యాలు కలగకుండా తగు ఏర్పాట్లలను ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరు సురేష్ బాబు, ధర్మకర్తల మండలి అధ్యక్షులు శేషం వీర వెంకట కష్ణమూర్తి చేశారు.





ఘనంగా 'రవీంద్రభారతి' వార్షికోత్సవం

పెనమలూరు : విజయవాడ రవీంద్రభారతి విద్యాసంస్థలు తులసీనగర్ బ్రాంచ్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యాసంస్థల చైర్మన్ వీరమాచినేని వంశీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో ఉన్నత స్థానానికి వెళ్లాలంటే చిన్ననాటి నుంచి క్రమశిక్షణ, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఎకడమిక్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ వీరమాచినేని శాంతి, జిఎం రమేష్, ఎకడమిక్ హెడ్ రమా, జోనల్ ఇన్‌చార్జి సరళ, రమేష్, బ్రాంచ్ ప్రిన్సిపల్ లావణ్య పాల్గొన్నారు.



నాగవరప్పాడులో బోర్‌వెల్ ఏర్పాటు

ప్రజాశక్తి-గన్నవరం : ఉంగుటూరు మండలం నాగవరప్పాడు గ్రామంలోని జగనన్న లే అవుట్‌లో బోర్ వెల్ ఏర్పాటు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎండిఓ శేషగిరిరావు మాట్లాడుతూ జగనన్న లేఅవుట్‌లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉంగుటూరు మండలంలో వచ్చే ఉగాది నాటికి 985 గహాలు పూర్తిచేసేందుకు వేగవంతమైన చర్యలు తీసుకుం టున్నామని చెప్పారు. పేదలందరూ నిర్మాణం చేసిన వారి సొంత ఇళ్లల్లో సంతోషంగా జీవించాలనికోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సీమయ్య పాల్గొన్నారు.



నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో ఆదివారం గవిరినేని లలిత కుమారి జ్ఞాపకార్థం 60 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. అలాగే మధుమేహ వ్యాధిగ్రస్తులకు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ రజిని 60 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జంగం మోహన్ రావు, ప్రసాద్, ఫణి గోపాల్, సూరపనేని పరమామయ్య, సిహెచ్ రాజా, మూల్పూరి సుధాకర్ దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-గుడివాడ : ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బైపాస్‌రోడ్డులోని మమత వద్ధుల ఆశ్రమంలో భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసి యేషన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, అసోసియేసన్ సభ్యులు లక్ష్మీనారాయణరెడ్డి, శివ, కుటుంబరావు, సుధాకర్ పాల్గొన్నారు.

సినీనటుడు తారకరత్నకు నివాళి

ప్రజాశక్తి-గుడివాడ : సినీ నటుడు, టిడిపి నాయకుడు నందమూరి తారకరత్న అకాల మరణానికి టిడిపి అధ్వర్యంలో సంతాపం తెలిపారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో సినీ నటుడు తారకరత్న చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, వసంతవాడ దుర్గారావు, కంచర్ల సుధాకర్, మజ్జాడి నాగరాజు, పోలాసి ఉమామహేశ్వరరావు, పేద్దు వీరభద్రరావు, షేక్ జానీషరీఫ్,ముళ్లపూడి రమేష్, తదితరుల పాల్గొన్నారు. అలాగే వెనిగండ్ల పౌండేషన్ అధ్వర్యంలో పలువురు తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డెల్టా ప్రాజేక్టు మాజీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ(చంటి), తులసి, ఆరికెపూడి రామశాస్త్రులు, చల్లగుళ్ళ సుబ్రహ్మణ్యం, తులసి రాణి, షేక్ ఇబ్రహీం, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని టిడిపి కార్యాలయం వద్ద జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్ రామ్(రాజా) తారకరత్న చిత్రపటానికి పూలదండలు వేసి నివాళు లర్పించారు. తారకరత్న మరణం సినీ పరిశ్రమకే కాక తెలుగుదేశం పార్టీకి కూడా తీరని లోటు అని మండలి వెంకట్రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి వెంకటేశ్వరరావు బండే రాఘవ కర్ర సుధాకర్ ఘంటసాల రాజమోహన్రావు ఎలవర్తి చిన్న రేపల్లె కష్ణారావు కొల్లూరి వాసు కొండవీటి చిన్ననాగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పమిడిముక్కల : నందమూరి తారకరత్న మరణం తీరని లోటు అని పామర్రు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా అన్నారు. ఆదివారం కపిలేశ్వరపురం, మర్రివాడ వీరంకిలాకులలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని తారకరత్నకు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆతినేని రామబ్రహ్మం, జక్కా శ్రీనివాసరావు, పర్చూరు వెంకటేశ్వరరావు, సర్పంచ్ ఫ్రాన్సిస్, గోపాలపురం సర్పంచ్ భూషయ్య పాల్గొన్నారు.



గుడివాడలో...



అవనిగడ్డలో...



పమిడిముక్కలలో...

శ్రీధర్‌కు సన్మానం

ప్రజాశక్తి-నందిగామ: ఇటీవల కేంద్ర మంత్రి పశుపతి పరాస్‌కుమార్ చేతుల మీదుగా ఆత్మ నిర్భర్ భారత వికాస్ రత్న అవార్డు అందుకున్న



జిల్లా పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు, నందిగామ పట్టణ పుర ప్రముఖులు రామిరెడ్డి శ్రీధర్‌ను నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఆదివారం నందిగామ క్లాత్ మర్చంట్ హాలులో పన్మానించారు. ఈ కార్యక్రమంలో కామిశెట్టి వెంకటేశ్వరరావు, పూజారి రాజేష్, తోటకూర పద్మావతి, తాటి శివకృష్ణ, సుధాకర్, నాయిని సతీష్, సింగంశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రతిభాన్వేషణ పరీక్షలో రిత్విక ప్రతిభ

విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభాన్వేషణ పరీక్షలో కెఎస్‌ఆర్ జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్



ఏడో తరగతి విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో ఎడ్యుకేషన్ ఎపిఫని ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఈ ఏడాది జనవరి 24న నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షలో పాఠశాలకు చెందిన కుందేటి రిత్విక అత్యధికంగా 63 మార్కులు సాధించి ఎన్‌టిఆర్ జిల్లా ప్రథమ ర్యాంకు కైవసం చేసుకుంది. ప్రభుత్వ పాఠశాల విద్యార్థి అత్యుత్తమ ర్యాంకు సాధించడం విశేషం. ఈ సందర్భంగా రిత్వికను పాఠశాల యాజమాన్యం, తోటి విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

నేడు స్పందన

ప్రజాశక్తి-విజయవాడ: జిల్లా కలెక్టరేట్ కార్యాలయ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ యస్.ఢిల్లీ రావు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల ఉన్నతాధికారులు ఉదయం 10 గంటలకు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని కలెక్టర్ డిల్లీ రావు అన్నారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ మాస్కు ధరించాలని కలెక్టర్ ఢిల్లీ రావు కోరారు. అలాగే నగరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఉదయం పది గంటల నుండి స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సబ్ కలెక్టర్ అదితి సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్ స్థాయి అధికారులు స్పందన కార్యక్రమానికి తప్పనిసరి హాజరు కావాల్సి ఉంటుందని సబ్ కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



27 నుంచి మహిళా కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని శ్రీమతి గెంటేల శకుంతలమ్మ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 27, 28, మార్చి ఒకటో తేదీన సామినేని వెంకట మల్లికార్జునప్రసాద్ (ఎస్‌విఎం ప్రసాద్) మెమోరియల్ టోర్నమెంట్ రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ ఆహ్వాన పోటీలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను తెలిపారు. ఆదివారం కళాశాలలోని సౌకర్యాలను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన ఎస్‌జిఎస్ కళాశాల క్రీడా మైదానంలో పోటీలను హోం శాఖ మంత్రి తానేటి వనిత ప్రారంభిస్తారన్నారు. పోటీలు సాయంత్రం 5 నుంచి రాత్రి 9 గంల వరకు జరుగుతాయన్నారు. ఒకటో తేదీ ముగింపు కార్యక్రమంలో మంత్రి ఆర్కే రోజా పాల్గొంటారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడాలు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గత 30 సంవత్సరాల నుంచి తన సోదరులైన సామినేని వెంకట మల్లికార్జునప్రసాద్ మెమోరియల్ టోర్నమెంట్ పేరుతో క్రీడలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, చిల్లకల్లు గ్రామ నాయకులు విజయ్, కోచ్ గంటా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



స్పాన్సర్లను సన్మానిస్తున్న మంత్రి జోగి రమేష్





రాష్ట్రస్థాయిలో పోటీల నిర్వహణకు చర్యలు

విఎంసి స్పోర్ట్స్, కల్చరల్ మీట్ ముగింపు సభలో మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు పెద్ద ఎత్తున జరిగిన స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్‌లో కార్పొరేటర్లు, అధికారులు, ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది పాల్గొని విజయవంతం చేయడం ఎంతో ఆనందంగా ఉందని, ఇటువంటి ఈవెంట్స్‌ను ర్యాస్థాయిలో నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామని గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ తెలిపారు. స్థానిక ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో విఎంసి స్పోర్ట్స్, కల్చరల్ మీట్ ముగింపు సభ ఆదివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ నిర్వహించినట్లుగానే రాష్ట్ర స్థాయిలో కూడా సచివాలయ సిబ్బందికి ప్రత్యేకంగా ఇటువంటి క్రీడా పోటీలను నిర్వహించి, వారిని అన్ని రకాలుగా ప్రోత్సహించడానికి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ ప్రణాళికా బద్దంగా ఎంతో చక్కటి వాతావరణంలో అందరినీ కలుపుకొని ఇటువంటి ఈవెంట్స్ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు వివిధ రూపాల్లో సేవలు అందిస్తున్న అధికారులు, ఉద్యోగుల్లో, సిబ్బందిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని బయటకు తీసుకువచ్చేందుకు చేసిన కృషి అభినందనీయమన్నారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఉత్సాహంగా ఆటల్లో, పాటల్లో, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారన్నారు. నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ క్రీడలతో పాటు ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈవెంట్స్ నిర్వహణకు అవసమైన ఏర్పాట్ల కోసం అనేక మంది స్పాన్సర్స్ ముందుకు వచ్చి సహకరించారని తెలిపారు. అనంతరం వివిధ ఈవెంట్స్‌లో విజేతలకు మంత్రి జోగి రమేష్ బహుమతులు అందజేశారు. ముందుగా 2023 విఎంసి డైరీని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో విఎంసి అదనపు కమిషనర్ (జనరల్) ఎం శ్యామల, చీఫ్ ఇంజినీర్ ఎం ప్రభాకర్, సిటీ ప్లానర్ ప్రసాద్, విఎఎస్ డాక్టర్ ఎ రవిచంద్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా పోటీలు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చివరి రోజు ఆదివారం ఉదయం కార్పొరేటర్లకు, ఆయా విభాగాల ఉన్నతాధికారులకు ఆటల పోటీలు జరిగాయి. 100 మీటర్ల నడక పోటీల్లో మహిళా కార్పొరేటర్ విభాగంలో 8వ వార్డు కార్పొరేటర్ సిహెచ్ ఉషారాణి, స్పీడ్ వాక్ పురుష కార్పొరేటర్ విభాగంలో 32వ వార్డు కార్పొరేటర్ సిహెచ్ రామచంద్రరావు గెలుపొందారు. 100 మీటర్ల పరుగుపందెంలో మహిళా కార్పొరేటర్ల విభాగంలో సిహెచ్ ఉషారాణి, హెచ్ఒడి మహిళా విభాగంలో పబ్లిక్‌హెల్త్ టీమ్‌కు చెందిన ఎఎంఒహెచ్-1 డాక్టర్ కె సురేష్‌బాబు, గెలుపొందారు. షటిల్ బాడ్మెంటెన్ సింగిల్స్‌లో మహిళా కార్పొరేటర్లలో సిహెచ్ ఉషారాణి, మిక్స్‌డ్ డబుల్స్ కార్పొరేటర్ల విభాగంలో సిహెచ్ ఉషారాణి, ముమ్మనేని ప్రసాద్ టీమ్, షటిల్ బాడ్మెంటెన్ హెచ్ఒడి (ఉమెన్ సింగిల్స్) విభాగంలో అదనపు కమిషనర్ (జనరల్) ఎం శ్యామల గెలుపొందారు.

కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వాలు

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: కార్పొరేట్ల దోపిడీకి అండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కష్ణ తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్ సిపిఎం కార్యకర్తల సమావేశం ఆదివారం కొత్తపేటలోని ఎంహెచ్‌ఎస్ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా డివి కృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజలపై భారాలు వేస్తూ కార్పొరేట్ల దోపిడీకి అండదండలిస్తున్నాయని విమర్శించారు. దేశ ప్రతిష్ట అంతర్జాతీయంగా అప్రతిష్ట పాలు చేస్తున్నారని తెలిపారు. ప్రజల ఆస్తులు, భూములు, ప్రభుత్వ రంగ సంస్థలు బ్యాంకు ఎల్‌ఐసిల ప్రజాధనం లూటీ చేస్తున్నారని తెలిపారు. చెత్త పన్ను, ఆస్తి పన్ను, నీటి మీటర్ల భారాలు వేసి నగర ప్రజల నడ్డి విరుస్తున్నారని తెలిపారు. రేపు బసవ పున్నయ్య భవన్‌లో ఆదాని కుంభకోణం ప్రజల సంపదకు ముప్పు సదస్సును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమ సిపిఎం నగర కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నగర అభివద్ధికి నిధులు కేటాయించకుండా నగర ప్రజలపై మోయలేని భారాలు వేస్తున్నాయని తెలిపారు. షేక్ రాజా సాహెబ్ హాస్పిటల్‌ను వంద పడకల హాస్పిటల్ అభివద్ధి చేయాలని. పశ్చిమ నగరంలో డిగ్రీ కళాశాల ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్లో పెండింగ్‌లో ఉన్న అభివద్ధి పనులు పూర్తి చేసేందుకు కషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యవర్గ సభ్యురాలు జి.ఆదిలక్ష్మి, సభ్యులు ఎం.కొండారెడ్డి, డివిజన్ నాయకులు జి.నాగరాజు, జి.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ



బిఎన్ఐ ఎపి నెట్‌వర్కింగ్ కన్‌క్లేవ్ విజయవంతం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

వ్యాపారవేత్తల నడుమ స్నేహ బంధాన్ని నెలకొల్పి, పరస్పర వ్యాపారాభివృద్ధి దిశగా అడుగులేసే లక్ష్యంతో, బీఎన్ఐ విజయవాడ చాప్టర్ నిర్వహించిన ఏపీ నెట్వర్కింగ్ కన్‌క్లేవ్ విజయవంతంగా జరిగింది. నగరంలోని ఎస్ఎస్ కన్వెన్షన్‌లో ఆదివారం జరిగిన ఈ సదస్సులో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో పాటు, 1500 మంది వాణిజ్య ప్రతినిధులు పాల్గొన్నారు. వ్యాపారాన్ని విజయవంతంగా నిర్వహించడం, అవకాశాలను సృష్టించుకోవడం, వ్యాపార విస్తరణ తదితర అంశాల గురించి నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రతినిధులు ఆసక్తిగా పాల్గొన్నారు. ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ అన్నాదురై ప్రసంగం సదస్సుకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. వినియోగదారుల సేవలు, వ్యాపార నిర్వహణలో నూతన విధానాల గురించి ఆయన చేసిన ప్రసంగం వాణిజ్యవేత్తలకు స్ఫూర్తినిచ్చింది. అంకితభావంతో కషి చేస్తూ, వినూత్న విధానాలను అవలంభించడం ద్వారా వ్యాపారంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నాదురై ఉద్బోధించారు. వ్యాపారవేత్తలు ఒకరికొకరు సహకరించుకోవడం ద్వారా పరస్పర వ్యాపారాభివద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. వ్యాపారుల మధ్య అనుబంధం బలపడితే, వ్యాపారంలో ఎదురయ్యే సవాళ్లను అధిగ మించగలుగుతారని అన్నాదురై వివరించారు. బీఎన్ఐ విజయవాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు జై దేశాయ్, విశాల్ దేశాయ్ మీడియాతో మాట్లాడుతూ.. పరస్పర సహకారంతో వ్యాపారాభివద్ధి లక్ష్యంగా రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించామని, ఈ కాన్క్లేవ్ విజయవంతం కావడంతో తమ లక్ష్యం నెరవేరిందని అన్నారు. ఏ రంగంలోనైనా నెట్వర్కింగ్ కీలక భూమిక పోషిస్తుందని, వ్యాపార రంగంలోనూ నెట్వర్కింగ్ ను విస్తతం చేయడం ద్వారా అద్భుత ఫలితాలను ఆవిష్కరించవచ్చని చెప్పారు. వివిధ రంగాలకు చెందిన వారిని ఒక్క చోటికి చేర్చి, వారి నడుమ సుహద్భావ సంబంధాలను నెలకొల్పి, తద్వారా విస్తత వ్యాపార అవకాశాలను సష్టించేందుకు బీఎన్ఐ ఏపీ కాన్క్లేవ్ అద్భుతమైన వేదికగా నిలిచిందన్నారు. సదస్సును విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన వారందరికీ జై దేశాయ్, విశాల్ దేశాయ్ ధన్యవాదాలు తెలిపారు. బీఎన్ఐ ఏపీ నెట్వర్కింగ్ కాన్క్లేవ్ చైర్మన్ త్రినాథ్ నండూరి, కన్వీనర్ యడ్ల పార్థసారధి, కోర్ కమిటీ సభ్యుడు తిరుమల కుటుంబరావు తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

డేంజర్ బెల్స్

- పెరుగుతున్న హెచ్ఐవి కేసులు
- మరోవైపు హెపటైటిస్-బి
- గర్భిణులకు సోకుతుండటంపై ఆందోళన

పెరుగుతున్న హెచ్ఐవి కేసులతో జిల్లాలో డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. గర్భిణులకు మరింత సోకుతుండటంపై ప్రజలలో ఆందోళన వ్యక్తం అవుతుంది. భాగస్వామితో కాకుండా ఇతరులతో కలవటం, విచ్చలవిడి శంగారం, సురక్షిత పద్ధతులు పాటించక పోవటం ప్రాణాంతకమై ఎయిడ్స్ వ్యాధి బారిన పడేలా చేస్తోంది. భార్య కడుపులో ఉన్న బిడ్డకు సైతం హెచ్ఐవీ సోకుతోంది. కష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో ఇటీవల వెలుగు చూస్తున్న హెచ్ఐవీ కేసులను బట్టి పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నాయి.



ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

పాజిటివ్ రేటు తగ్గించేలా....

హెచ్ఐవీ పాజిటివ్ రేటు తగ్గించటమే లక్ష్యంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఎన్టీఆర్ జిల్లాలో 21,031 మంది, కృష్ణాజిల్లాలో 7,073 మంది ప్రస్తుతం హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులు ఉన్నట్లుగా గుర్తించారు. రెండు జిల్లాల పరిధిలో ఉన్న ఏఆర్టి, ఐసిటీసి కేంద్రాల ద్వారా తరచూ వైద్య సేవలు అందిస్తూ, వారు క్రమం తప్పకుండా మందులు వాడినా గ్రామస్థాయిలో ఉన్న ఏఎన్ఎం, ఆషా కార్యకర్తల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నారు. మూడు నెలల పాటు క్రమం తప్పకుండా ఏఆర్టీ కేంద్రాల ద్వారా మందులు వాడిన వారికి పింఛను అందజేస్తున్నారు. మచిలీపట్నంకు చెందిన ఓ మహిళ వైద్య పరీక్షల కోసం స్థానిక రాజుపేటలో నిర్వహించిన మెడికల్ క్యాంపులో చేసిన రక్త పరీక్షలలో పాజిటివ్ అని తేలింది. పెద్దాస్పత్రికి వెళ్ళి అక్కడ చేసిన పరీక్షల్లో ఆమెకు హెచ్ఐవీ పాజిటివ్ అని తేలింది. వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్న భర్త కారణంగా తనకీ దుస్థితి పట్టిందని తెలుసుకున్న ఆమె తీవ్ర మనోవేదనకు లోనైంది. అంతే కాదు ఇటీవల రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్న ఉన్నతాధికారికి కూడా హెచ్ఐవి పాజిటివ్ అని తేలింది.



విస్తృతంగా హెచ్ఐవీ పరీక్షలు

హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను గుర్తించటంతో వ్యాధి వ్యాప్తికి అరికట్టగలం అనే లక్ష్యంతో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలో పరీక్షల సంఖ్యను పెంచారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పతులు, రక్త నిధులలో ఎలాంటి ఆపరేషన్, టెస్ట్ చేసినా తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్ష చేస్తారు. గర్భం దాల్చిన ప్రతి మహిళ వైద్యసేవల్లో భాగంగా హెచ్ఐవీ పరీక్షలు చేస్తున్నారు. ఇలా ఈ ఏడాది 14,566 మందికి పరీక్షలు నిర్వహించగా వీరిలో 0.954 శాతం పాజిటివ్‌గా గుర్తించారు. వ్యాధిగ్రస్తులను గుర్తించటంతో వ్యాధి వ్యాప్తికి అరికట్టగలమని వైద్య సిబ్బంది కోరుతున్నారు.

స్వచ్ఛంద సంస్థల పర్యవేక్షణ పెంచాల్సిందే:


సెక్స్ వర్కర్లు, స్వలింగ సంపర్కులు, ట్రాన్స్ జెండర్లు, మాదక ద్రవ్యాలను సూదుల ద్వారా ఎక్కించుకునే వారికి హెచ్ఐవి ఎక్కువగా విస్తరిస్తుందని వైద్యశాఖాదికారులు భావిస్తున్నారు. ఇలాంటి వారికి అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు చేపట్టేందుకు కష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో 13 స్వచ్ఛంద సేవాసంస్థలు పనిచేస్తున్నాయి. వీటి నిర్వహణకు ఏపిసాక్స్ నుంచి నిధులు కేటాయిస్తున్నారు. కానీ కొన్ని సంస్థలు కాగితాల్లోనే తప్ప క్షేత్రస్థాయిలో కనిపించటం లేదు. ఏపీ సాక్స్ నిధులతో నిర్వహిస్తున్న సంస్థ కార్యకలాపాలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించటంపై విమర్శలున్నాయి.

హెచ్ఐవికి తోడుగా హెపటైటిస్ బి:

హెపటైటిస్ బి ఒక కాలేయ సంబంధిత వ్యాధి, హెపటైటిస్ బి సోకిన వ్యక్తి రక్తం, వీర్యం, ఇతర శరీర ద్రవాల వల్ల ఇతరులకు సోకుతుంది. ఇది అసురక్షతమైన లైంగిక సంపర్కం, సూదులు, సిరంజిలు పంచుకోవడం, తల్లి నుండి బిడ్డకు సంక్రమిస్తుంది. హెపటైటిస్ బితో బాధపడుతున్న చాలా మందికి ఈ వ్యాధి లక్షణాలు తెలియదు. కనుక వైరస్ సోకినట్టు గ్రహించలేరు. వ్యాధి లక్షణాలుగా జ్వరం, అలసట, ఆకలి లేకపోవడం, వికారం, వాంతులు, కడుపునొప్పి, మూత్రం రంగుమారడం, కామెర్లు వ్యాధి లక్షణాలుగా వుంటాయి.

హెచ్ఐవి హైరిస్క్ గ్రూపుల వారికి హెపటైటిస్ బి:

హెచ్ఐవి హైరిస్క్ గ్రూపుల వారికి హెపటైటిస్ బి సోకే అవకాశం ఉంది. హెపటైటిస్ బి టీకాలు తీసుకోవడం ద్వారా వ్యాధి బారిన పడకుండా రక్షణ పొందవచ్చు. హెపటైటిస్ బి వైరస్ కు టీకా (వ్యాక్సిన్) ను అన్ని ఎఆర్‌టి కేంద్రాల్లో ఉచితంగా అందిస్తున్నారు. భారత దేశంలో 40 మిలియన్ల మంది హెపటైటిస్ బి తో బాధపడుతున్నారని అంచనా. హెపటైటిస్ వైరస్ ఉన్నవారిలో 90శాతం మంది సరైన చికిత్సతో పూర్తిగా నయం అవుతున్నారు. హెపటైటిస్ బి నిర్ధారణ పరీక్ష చేయించుకుని వ్యాక్సిన్ తీసుకోవాలి. రాష్ట్రంలోని అన్ని ఎఆర్టి కేంద్రాల్లో హెపటైటిస్ బి పరీక్ష, వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తున్నారు. ప్రతి ఒక్కరూ మూడు డోసులు క్రమం తప్పకుండా తీసుకుని హెపటైటిస్ బారిన పడకుండా చూసుకోవాలి.





మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రిశ్వరరావు

వ్యవసాయంలో యాంత్రీకరణపై అవగాహన

ప్రజాశక్తి-ఉయ్యూరు : ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో వ్యవసాయంలో యాంత్రీకరణ తప్పనిసరి కానుందని మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. కడవకొల్లులో వన్డే బసవరాజ్యం స్మారక కమ్యూనిటీ హాల్లో ఆదివారం ప్రాణధార ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరి వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ అవగాహన సమావేశంలో వడ్డె ముఖ్యఅతిథిగా పాల్గొని వ్యవ సాయంలో సాధక బాధకాలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, యాంత్రీకరణ అవ సరాన్ని తెలియచేశారు. పెరిగిన ఎరువుల ధరలు, కూలీ రేట్లు, కూలీల కొరత, వాతా వరణ పరి స్థితులు, ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అవగాహన కల్పించారు. ప్రాంతాల వారిగా ఆయా నేలలకు అనుగుణం గా వ్యవసాయానికి ఉపయోగపడేలా యంత్రాలు తయారు చేయవలసిన అవసరాన్ని వ్యవసాయ నిపుణుడు హరిచ్చంద్రప్రసాద్ తెలియచేశారు. ప్రాణధార ఫౌండేషన్ ద్వారా వ్యవసాయ రంగానికి చేస్తున్న సేవలు ఫౌండేషన్ ఎండీ టి. యోగేంద్రరావు వివరించారు. వ్యవసాయంలో సాంకేతికతను టెక్నాలజిష్టు కె. పుండరీకాక్షుడు తెలియచేశారు. మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు, వెలగపూడి ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.



ఉంగుటూరు మండలంలో పాల్గొన్న టిడిపి నాయకులు

ఇందుపల్లిలో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి-గన్నవరం : ఉంగుటూరు మండలం ఇందుపల్లి గ్రామంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు ఆరుమాళ్ళ వెంకట కష్ణా రెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు, యూనిట్ ఇంచార్జి వేనిగల్ల రాంబాబు, పార్లమెంటరీ నాయకులు బెనర్జి, పోలవరపు కష్ణ, పోలవరపు శ్రీనివాస్, నడకుదిటి రామకష్ణ,రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చల్లపల్లి : దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ దళితులకు తీరనిద్రోహం చేశారని తెలుగుదేశం పార్టీ కష్ణాజిల్లా ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్(రాజా) విమర్శించారు. టీడీపీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఆదివారం పాగోలు దళితవాడలో నిర్వహించారు. దళితవాడలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ దళితుల సంక్షేమం కోసం ఉన్న అనేక పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందనీ, ఎస్సీ కార్పోరేషన్లకు చిల్లిగవ్వ కేటాయించకుండా నిర్వీర్యం చేశారనీ సబ్ ప్లాన్ నిధులతో దళితవాడల అభివద్ధి కూడా చేపట్టలేదని తెలిపారు. అన్నివర్గాల ప్రజలు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటూ ఆందోళనచెందే పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జిలు మల్లంపల్లి శివరామకష్ణ, మోర్ల శివ, పార్టీనేతలు మేకా వెంకటేశ్వరరావు, పైడిపాముల రమేష్, కనుమూరి వెంకటేశ్వరరావు, వీర్ల మధు, వక్కలగడ్డ శివరామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

'రాయబారం'ను జయప్రదం చేయండి




ప్రజాశక్తి-గన్నవరం : ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలలో జమ చేయాలని, రైతుల వద్ద ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని కోరుతూ ఈనెల 20వ తేదీన ఉదయం 10 గంటలకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కార్యాలయం విజయవాడలో జరిగే రాయబారం కార్యక్రమం జిల్లాలోని రైతులు, కౌలు దారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కోశాధికారి టీవీ లక్ష్మణస్వామి పిలుపు నిచ్చారు. ఆదివారం ఉంగుటూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధిక వర్షాలు, తుఫానులకు తట్టుకొని, ఇబ్బందులు పడి వరి పండించిన రైతులు ధాన్యం తొలి నెలరోజులు దాటినా డబ్బులు రాకపోవడంతో, వ్యవసాయ ఖర్చులకు అప్పులు తెచ్చిన వాటికి వడ్డీలు కట్టలేక రైతులు, కౌలు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాటా కూలి రవాణా చార్జీలు కూడా జమ కావడం లేదని అన్నారు.ెండవ పైరు మినుము, పెసర వచ్చిన తర్వాత వరికుప్పలు నూర్చే అలవాటు ఉన్న ప్రాంతాలలో ఈనెల 16 నుండి ధాన్యం కొనుగోలు నిలిపి వేస్తామని ప్రకటన పిడుగుపాటు లాంటిదని పేర్కొన్నారు. ఇప్పటికే కష్ణాజిల్లాలో 40 మిల్లులలో కొనుగోలు నిలిపివేశారని, ఇప్పటికీ 40 శాతం కుప్పలు నూర్చవలసి ఉన్నదన్నారు. కావున ఖరీఫ్ ధాన్యం మొత్తం కొనుగోలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనని పై సమస్యల పరిష్కారానికి విజయవాడ పౌర సరఫరాల శాఖ కార్యాలయం వద్ద జరిగే రాయబారం కార్యక్రమానికి చేపట్టామన్నారు. రైతులు, కౌలు రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కౌలుదారుల సంఘం నాయకులు అజ్మీర వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మంచినీటి చెరువు శుభ్రతకు చర్యలు : సర్పంచ్

ప్రజాశక్తి-గన్నవరం : ఉంగుటూరు మండలం వెన్నుతల గ్రామ పంచా యితీలో మంచి నీటి చెరువు పరిశు భ్రతకు చర్యలు తీసుకుంటున్నా మని సర్పంచ్ తెల్లాకుల రామ్మో హన్‌రావు తెలి పారు. మంచినీటి చెరువులో బ్లీచింగ్ చల్లించి శుభ్రం చేయిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు పరిశుభ్రమైన నీటిని అందించడం ద్వారా అంటు రోగాలు ప్రబల కుండా చేస్తున్నట్లు వివరించారు. చెరువులో తూటు కాడ తొలగించామన్నారు.





ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల పరిధిలోని కే కొత్తపాలెం గ్రామంలో కష్ణా నది సమీపంలో కొలువుతీరిన శ్రీ దుర్గా కోటేశ్వరస్వామి వారి దేవస్థాన ఆరవ వార్షికోత్సవ, మహాశివరాత్రి పర్వదిన ప్రత్యేక పూజ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కార్యక్రమాలలో భాగంగా నాలుగవ రోజైన ఆదివారం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ వ్యవస్థాపకులు రామిశెట్టి రామకష్ణ, నాగరాణి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని పండితుల వేదమంత్రోర్చనల నడుమ శాస్త్రవేత్తంగా పూజలు చేశారు. విఘ్నేశ్వర పూజ, దుర్గా హెూమం, అప మత్యు హెూమం, స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, నిత్య బలిహరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలు 20వ తేదీ సోమవారం రాత్రి తో ముగుస్తాయని ఆలయ వ్యవస్థాపకులు తెలిపారు.


నేడు డయల్ యువర్ ఆర్‌టిసి డిఎం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ఆర్టీసీ డిపోలో 'డయల్ యువర్ డి.యం." కార్యక్రమం సోమవారం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ శివాజీ తెలిపారు. గన్నవరం పరిసర ప్రాంత ప్రయాణీకులు తమ విలువైన సలహాలు. సూచనలు మరియు సమస్యలను 8790996090 నెంబరు ఫోన్ ద్వారా పైన తెల్పి ఆర్‌టిసి అభివద్ధికి తోడ్పాడాలని కోరారు.



గృహ సారథులకు శిక్షణ

ప్రజాశక్తి - పెడన : పట్టణంలోని దేవాంగ కల్యాణ మండపంలో ఆదివారం వైసిపి గహ సారథులు, సచివాలయ కన్వీనర్ల శిక్షణ తరగతులు జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, కెడిసిసిబి చైర్మన్, వైసిపి పెడన నియోజకవర్గ పరిశీలకులు తన్నీరు నాగేశ్వరరావు, కృష్ణాజిల్లా వైసిపి యువజన నాయకులు జోగి రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.



యనమలకుదురు ఆలయంలో సిపి పూజలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మహాశివరాత్రి మహోత్సవం సందర్భంగా పెనమలూరు మండలం యనమలకుదురులోని శ్రీపార్వతీ సమేత రామలింగేశ్వరస్వామిని ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ప్రధాన అర్చకులు ఘన స్వాగతం పలికారు. అర్చకుల వేదమంత్రాల నడుమ ఆశీర్వదించి, స్వామి వారి శేష వస్త్రం, చిత్రపటం, ప్రసాదం అందించారు.

బొండా ఉమా నివాళి

ప్రజాశక్తి - విజయవాడ : బెంగుళూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించిన సినీ హీరో నందమూరి తారకరత్న చిత్రపటానికి ఆదివారం టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమమహేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మొగల్రాజపురంలోని బొండా ఉమా కార్యాలయలంలో ఈ కార్యక్రమం జరిగింది.



ఆటో, రవాణా రంగ కార్మికులపై దాడిని తిప్పికొట్టాలి

ప్రజాశక్తి - విజయవాడ : పట్టణాల నుంచి గ్రామాల వరకు ప్రజలను తమ గమ్యస్థానాలకు చేరుస్తూ ప్రజలకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్న ఆటో, రవాణా రంగ కార్మికులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దాడిని ప్రతిఘటించాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.మోహన్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. విజయవాడ నగరంలోని బాలోత్సవ భవన్‌లో ఐయఫ్‌టీయు విజయవాడ నగర 5వ మహాసభ జరిగింది. ముందుగా ఐయఫ్‌టీయు జెండాను రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.రామకష్ణ ఆవిష్కరించారు. అనంతరం ఐఎఫ్‌టియు నాయకులు కే.రవీంద్ర అధ్యక్షతన జరిగిన మహాసభలో మోహన్ మాట్లాడుతూ ఆటోరవాణా రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందన్నారను. స్వతంత్రంగా తమ రెక్కల కష్టంపై ఆధారపడి జీవిస్తున్న ఆటో రవాణా రంగ కార్మికుల జీవితాలపై దాడి చేస్తూ రోడ్డు భద్రత చట్టం 2020 తీసుకొచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 21 తీసుకొచ్చి ఈ చలానాల పేరుతో ఆటో కార్మికుల జేబులు కొల్లగొడుతోందని విమర్శించారు. ఈ మహాసభలో పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు ఎల్.రమాదేవి, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు యు.గనిరాజు పాల్గొన్నారు.



23న హెచ్‌పిసిలో రసాయన విపత్తుపై మాక్ డ్రిల్

ప్రజాశక్తి - విజయవాడ : నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్డిఎంఏ), ఆంధ్రప్రదేశ్ స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఏపీఎస్డిఎంఎ) సూచనల మేరకు రసాయన విపత్తుపై ఆఫ్‌సైట్ ఎమర్జెన్సీ మాక్ ఎక్సర్‌సైజ్ ఈనెల 23వ తేదీ ఉదయం 9 గంటల నుండి జి.కొండూరు మండలం కట్టుబడిపాలెంలోని హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌లో నిర్వహించనున్నట్లు డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డిఆర్ఎఫ్), రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డిఆర్ఎఫ్)తోపాటు ప్రధాన ప్రమాద కర్మాగారాలకు చెందిన రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక సేవలు, వైద్య, ఆరోగ్యం, పరస్పర సహాయ సభ్యులు ఈ మాక్ ఎక్సర్‌సైజ్‌లో పాల్గొంటారని తెలిపారు. కర్మాగారాల్లో పూర్తిస్థాయిలో భద్రత ప్రమాణాల అమలు, ఏదైనా ప్రమాదం సంబంధించిన సందర్భంలో చేపట్టే చర్యలను వివరించే విధంగా నమూనా మాక్ డ్రిల్ నిర్వహిస్తామని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి - విజయవాడ : సూర్యారావుపేట సెక్షన్ చుట్టుగుంట సబ్ స్టేషన్ 11 కేవీ సీతారామపురం ఫీడర్, కస్తూరిబాయిపేట ఫీడర్ల పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మతులు, మెయింటెనెన్స్ నిమిత్తం సోమవారం ఉదయం 8 నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎపిసిపిడిసిఎల్ విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజినీర్ బి.వి.సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. విశాలాంధ్ర ప్రెస్, బోయపాటి వారి వీధి, కడియాల వారి వీధి, బెల్లపు శోభనాద్రి వీధి, చలసాని వెంకట కష్ణయ్య వీధి, కోవెలమూడి వారి వీధి, దాసరి వారి వీధి, స్వాతి ప్రెస్, సూర్యనారాయణ వీధి, పాపయ్య వీధి, బారిస్టర్ వీధి, నేతాజీ వీధి, శ్రీనివాసరావు వీధి, పుష్పా హోటల్, కాళేశ్వరావు రోడ్, ప్రకాశం రోడ్, లతా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, పొగాకు బ్యారెన్ రోడ్, కస్తూరిబాయి పేట, రామనాధం వీధి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మొఘలరాజపురం సెక్షన్ మహాత్మా గాంధీ ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రం 11కేవీ శివగిరి ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు, మెయింటినెన్స్ నిమిత్తం సోమవారం ఉదయం 8 నుండి 10 గంటల వరకు శివాలయం వీధి, గుమ్మడి తోట, గుమ్మడి వారి వీధి, బోయపాటి మాధవరావు వీధి, బందెలదొడ్డి, సిఎస్ఐ చర్చి ఏరియా, కమిలి బాబా ఆశ్రమం, శివగిరి తదితర ప్రాంతాల్లో కూడా సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటం : ఐఎఫ్‌టియు

ప్రజాశక్తి - విజయవాడ : మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు సంఘటితంగా నిర్వహించాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు పి.ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం బందరులాకుల వద్దగల స్వాతంత్ర్య సమరయోధుల భవనంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఇఫ్టూ) ఎన్టీఆర్ జిల్లా ప్రథమ మహాసభ జరిగింది. ఈ మహాసభలో ప్రసాద్ మాట్లాడుతూ ఎల్ఐసీ, బ్యాంకింగ్, నౌకా, విమాన, ఉక్కు లాంటి ప్రభుత్వ రంగ పరిశ్రమలను అంబానీ, అదాని లాంటి కార్పొరేట్లకు కేంద్రం అప్పగిస్తోందని విమర్శించారు. ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. పోలారి, రాష్ట్ర కోశాధికారి యూ.వెంకటేశ్వరరావు, పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.గంగా భవాని, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి ఐ.రాజేష్, ఇఫ్టూ నగర కార్యదర్శి పి.ప్రసాద రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షునిగా ముని శంకర్, ప్రధాన కార్యదర్శిగా ఎ. రవి చంద్రను మహా సభ ఎన్నుకుంది.





'ఠాగూర్'లో సంగీతం శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ : ఎంజి రోడ్డులోని ఠాగూర్ లైబ్రరీలో ఆదివారం సంగీతం, భగవద్గీత తరగతులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో లైబ్రేరియన్ రమాదేవి, సంగీతం టీచర్ మాధురి, ఝాన్సీ, ఫణిబాబు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

కన్నుల పండువగా రథోత్సవం

కమిటీ సభ్యుల నేతృత్వంలో శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయం నుండి బయలుదేరి కనకదుర్గానగర్, పాత శివాలయం, కెనాల్ రోడ్డు మీదుగా రథోత్సవం రథం సెంటర్ వరకూ సాగింది. తొలుత ఉత్సవ మూర్తులను రథంపై ఉంచి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం విజయవాడ నగర పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా, మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ళ భ్రమరాంబ రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీ కన్యకపరమేశ్వరీ అన్నసత్రం కమిటీ ఆధ్వర్యంలో సుమారు 154 ఏళ్ల నుండి మహాశివరాత్రి మరుసటిరోజు రథోత్సవం నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది. రథోత్సవంలో కళ్లు మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులు, ప్రత్యేక బృందాలతో కోలాట నృత్యాలు, బేతళ డప్పు వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కెనాల్ రోడ్డు రథం సెంటర్ నుండి ప్రారంభమైన రథోత్సవం శ్రీ గణపతి దేవస్థానం వరకూ తిరిగి యధాస్థానానికి చేరుకుంది. అనంతరం తిరిగి కనకదుర్గానగర్ మీదుగా శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయం శ్రీ అమ్మవారి స్వామివార్ల ఉత్సవమూర్తులు చేరుకున్నాయి. పాత శివాలయం, బుద్ధవారి దేవాలయ కార్యనిర్వహణాధికారులు ఎస్.హేమలతాదేవి, గెల్లి హరిగోపీనాథ్ బాబు పాల్గొన్నారు.

నేటి నుండి ప్రయోగ పరీక్షలు

హాజరవుతారు. కృష్ణా-1లో ఎంపిసి గ్రూపు పరీక్షలకు 20,147 మంది, బైపిసి గ్రూపు పరీక్షలకు 7,391 మంది హాజరుకానున్నారు. కష్ణా-2 పరిధిలో 13,751 మంది విద్యార్థులున్నారు. వీరిలో ఎంపిసి గ్రూపు విద్యార్థులు 9,735 మంది, బైపిసి గ్రూపు విద్యార్థులు 4,016 మంది హాజరు కానున్నారు.

ప్రశ్న : కాపీయింగ్ నివారణకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు ?

ఎక్కడా మాస్ కాపీయింగ్‌కు తావులేకుండా నిఘా ఏర్పాటు చేశాం. అన్ని పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేశాం. ప్రయోగ పరీక్షా కేంద్రాల్లో ప్రతి అంశాన్నీ సిసి కెమెరాల్లో పూర్తి స్థాయిలో రికార్డు చేస్తారు. ఎక్కడైనా అనుమానాస్పద ఘటనలు జరిగితే వెంటనే ప్రత్యేక యాప్ ద్వారా అధికారులకు సమాచారం అందజేస్తాం. అవకతవకలు జరిగితే ఆ పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లదే బాధ్యత. నాలుగు స్క్వాడ్‌ల సిబ్బందితోపాటు కలెక్టర్ చైర్మన్‌గా హైపవర్ కమిటీ, ఆర్ఐఒ కన్వీనర్‌గా డిఇసి (డిస్ట్రిక్ ఎగ్జామినేషన్) కమిటీలు నిరంతరం పరీక్ష కేంద్రాలను పర్యవేక్షిస్తాయి.

ప్రశ్న : పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించారా ?

వేసవి దష్ట్యా పరీక్షా కేంద్రాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించాం. కేంద్రాల వద్ద ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నాం. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోడానికి అవసరమైన బస్సులను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేశారు.

ప్రశాంతంగా ఎస్ఐ పరీక్షలు

అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపి రాణా మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఎస్ఐ స్థాయి అధికారులను ఏర్పాటు చేశామని, ఎసిపిని పర్యవేక్షణాధికారిగా నియమించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు విశాల్ గున్ని, కె.శ్రీనివాస్, ఎసిపి డాక్టర్ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు. కృష్ణాజిల్లాలో ఏర్పాటు చేసిన 11 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 5502 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 4782 మంది పరీక్షలకు హాజరయ్యారు. 720 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించినట్లు ఎస్‌పి పి.జాషువా తెలిపారు.

దేశాభివృద్ధిలో జాతీయ బ్యాంకుల పాత్ర కీలకం

- ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. రవీంద్రనాథ్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : స్వాతంత్ర్యం తర్వాత జరిగిన దేశ అభివద్ధిలో జాతీయ బ్యాంకుల పాత్ర ఎంతో ఉందని, ఆ బ్యాంకుల జాతీయీకరణ, ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ వల్ల మాత్రమే సాధ్యమైందని ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.రవీంద్రనాథ్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మచిలీపట్నం రీజియన్ ప్రథమ ద్వైవార్షిక సమావేశం ఆదివారం స్థానిక వేడుక ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ దేశాభివద్ధిలో ముఖ్య భూమిక పోషిస్తున్న జాతీయ బ్యాంకులను నేడు ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలనుకోవడం దేశ ఆర్థిక శ్రేయస్సుకు విఘాతం కలిగిస్తుందని అవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని పేర్కొన్నారు. మరోవైపు బ్యాంకులకు వేల కోట్లు బాకీలు ఎగ్గొట్టి సమాజంలో పెద్ద మనుషులుగా చలామణీ అవుతున్న వ్యక్తులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం మాని ఆ భారాన్ని ఛార్జీల రూపం లో ప్రజలపై మోపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో ఏపియుబిఈఎ, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ శ్రీ ఎన్. లక్ష్మీపతి రావు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మచిలీపట్నం రీజియనల్ హెడ్ ఎస్.వి.ఎస్. హారిరాం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మచిలీపట్నం డిప్యూటీ రీజియనల్ హెడ్ శ్రీ పోతురాజు, ఏపిటిబిఈఎఫ్, వైస్ ప్రెసిడెంట్ వై. శ్రీనివాసరావు, ఏపియుబిఈఎ ప్రెసిడెంట్ కాలే శ్రీనివాస్ పాల్గొన్నారు.



నూతన కార్యవర్గం ఎన్నిక

ఏపియుబిఈఎ మచిలీపట్నం రీజియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రీజినల్ కార్యదర్శిగా వై.దుర్గారావు, డిప్యూటీ రీజినల్ కార్యదర్శిగా సి హెచ్,సలాం మహిళా విభాగం నుండి రీజినల్ కార్యదర్శిగా ఎం. వాణి, సహాయ రీజినల్ కార్యదర్శిగా కె.వీరభద్రయ్య , కోశాధికారిగా వి.ఉదయ కుమార్, కమిటి మెంబర్లుగా ఎ.శ్రీనివాసరావు, ఎం గోపి ,మహేష్ ,డి సాగర్, ఎం వి ఎస్ మూర్తి ,పి అనూష, జి రవితేజ ,రెడ్డప్ప నాయక్, భాష, కషన్, ప్రత్యేక కమిటీ సభ్యులుగా,పి సుభాని వై శేఖర్‌లు ఎన్నికయ్యారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణంలోని ఆర్ఎస్ గార్డెన్లో గృహ సారధలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్, రీజినల్ చైర్మన్ తాతినేని పద్మావతిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీకి చంద్రబాబు నాయుడుకు ప్రజలు గత ఎన్నికల్లో 23 సీట్లతో బుద్ధి చెప్పినా, సిగ్గు లేకుండా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. ప్రతి సామాన్యుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ధైర్యంగా బతుకుతు న్నారని అన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాల ద్వారా లక్షల రూపాయల లబ్ధి చేకూర్చి, వారికి ఆర్థిక భరోసా అందజేశామన్నారు. నందిగామ కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏమి చేసిందో .. తెలుగుదేశం పార్టీ ఏమి చేసిందో ప్రజలందరికీ తెలుసు అని, అందుకే అన్ని ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గ్రామ గ్రామాన విజయం అందించారని తెలిపారు .తెలుగుదేశం పార్టీ నిందలు వేయడం, ఆరోపణలు చేయడం తప్ప చేసేదేమీ లేదన్నారు. తెలుగుదేశం పార్టీ దుష్ప్రచారాలను ప్రజలు నమ్మ స్థితిలో లేరన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గహ సారధులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు పథకాలు వివరించి ఎన్నికల్లో ప్రజా మద్దతు ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం భారీ మెజారిటీతో ఏర్పడేలా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, వైస్ చైర్మన్లు మాడుగుల నాగరత్నం, ఓర్సు లక్ష్మి, ఆసుపత్రి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు, నాయకులు చిరుమామిళ్ల చిన్ని, కోటేరు ముత్తారెడ్డి, కౌన్సిల్ సభ్యులు -కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్‌సి అరుణ్‌కుమార్

లక్ష్మీపార్వతి వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి - నందిగామ : తారకరత్న మతిపై లక్ష్మీపార్వతి చేసిన వ్యాఖ్యలను హెచ్చ రిస్తున్నట్లు అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘ ఉపాధ్యక్షులు వడ్డెల్లి సాంబశివరావు ఖండిం చారు. ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ నందమూరి తారక రత్న ఎప్పుడో చనిపోతే లోకేష్ పాదయాత్రకు చెడ్డ పేరు వస్తుందని చంద్రబాబు కావాలని ప్రస్తుతం చనిపోయారని చెబుతున్నారనే తప్పుడు ప్రచారం చేస్తున్న లక్ష్మీపార్వతి ప్రకటన చేయడం సిగ్గుచేటు అన్నారు. ధైర్యం ఉంటే బెంగళూరు హదయాల హాస్పిటల్ కి వెళ్దాం రండి, రుజువు చేస్తే నేను నా ఎన్టీఆర్ అభిమాన సంఘాలకు రాజీనామా చేస్తాను, లేదంటే మీకు ఉన్న నామినేట్ పదవికి రాజీనామా చేసి చంద్రబాబు నాయుడు కాళ్లు పట్టుకొని క్షమాపణ చెప్పాలని సవాల్ చేశారు.



సింగ్‌నగర్ వద్ద రెండో ఫ్లైఓవర్ నిర్మించాలి

ప్రజాశక్తి-సింగ్‌నగర్ : రైల్వే ట్రాక్ పై సింగ్ నగర్ వద్ద రెండవ ఫ్లై ఓవర్ నిర్మించాలని, వాంబే కాలనీ వైపు రైల్వే ట్రాక్ క్రింద అండర్ పాస్ నిర్మించాలనిటాక్స్ పేయర్స్ అసోసియేషన్ సమావేశం తీర్మానించింది. టాక్స్ పేయర్స్ అసోసియేషన్, పౌరసంక్షేమ సంఘం సింగ్ నగర్, పాయకాపురం కమిటీల ఆధ్వర్యంలో సింగ్ నగర్ కృష్ణ హోటల్ సెంటర్‌లో ఆదివారం సమావేశం జరిగింది. టాక్స్ పేయర్స్ అసోసియేషన్, పౌరసంక్షేమ సంఘం ప్రతినిధులతో బాటుగా సింగ్‌నగర్ పరిసర ప్రాంతాలలోని వివిధ కాలనీలకు, వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విపరీతంగా పెరిగి పోయిన ట్రాపిక్ కు ప్రస్తుతమున్న ఫ్లై ఓవర్ చాలటంలేదని అన్నారు. రద్దీగా మారిన ట్రాపిక్ మూలంగా ప్రతిరోజూ ఏదో ఒక రూపంలో యాక్సిడెంట్లు జరుగుతున్నాయని, ప్రతి రోజూ ట్రాపిక్ జామ్ లతో సమయం వృధా అవుతోందని, ప్రయాణం ఇబ్బందిగా మారిందన్నారు. ఇప్పుడున్న ఫ్లైఓవర్ రెండు లైన్లదే కావటంతో చాలటంలేదని, ట్రాఫిక్ సజావుగా నడవాలంటే, యాక్సిడెంట్లు నివారించాలంటే ఇప్పుడున్నఫ్లై ఓవర్ కు అదనంగా మరో ఫ్లై ఓవర్ కావాలని, అలాగే వాంబే కాలనీ వైపు రైల్వే ట్రాక్ కింద అండర్ పాస్ కూడా ఏర్పాటు చేయాలని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ ఫ్లై ఓవర్ సాధన కోసం టాక్స్ పేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి యం.వి. ఆంజనే యులు కన్వీనర్ గా 35 మందితో కూడిన సింగ్ నగర్ రెండవ ఫ్లై ఓవర్ సాధన కమిటీ ఏర్పడింది. ఈ సాధన కమిటీ ఆధ్వర్యంలో అధికారులకు ప్రజా ప్రతినిధులకు మొమొరాండాలు సమర్పిం చాలని, అన్ని డివిజన్లలో సాధన కమిటీలు ఏర్పాటు చేయాలని ఈ సమా వేశం తీర్మానిం చింది.


మాట్లాడుతున్న ఆంజనేయులు

ఈ సమావేశంలో టాక్స్ పేయర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వి.సాంబిరెడ్డి, యం.వి. ఆంజనేయులు, వి. సుందరరామరాజు, పౌర సంక్షేమసంఘం నాయకులు పి.సాండిరెడ్డి, మంగపతి, మరియు వివిధ కాలనీలు, అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.



తారకరత్న మృతి పార్టీకి తీరనిలోటు : కొనకళ్ల

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : .నందమూరి తారక రామారావు మనవడిగా తెలుగు చిత్ర సీమకు పరిచయమై ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి అతి తక్కువసమయంలోనే ప్రేక్షులకు చేరువైన నందమూరి తారకరత్న మతి పార్టీకి తీరని లోటని మాజీ ఎంపి, టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ రావు పేర్కొన్నారు.స్థానిక పార్లమెంట్ టీడీపీ పార్టీ కార్యాలయం లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నందమూరి తారకరత్న చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించి అయన మతికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ లో క్రియాశీలకంగా పార్టీ కార్యకలాపాలలో పాల్గొంటూ ఇటు రాజకీయాల్లో కూడా తనదైన ముద్ర వేశారన్నారు. ఈ కార్యక్రమంలో మోటమర్రి బాబా ప్రసాద్ ,సమతా కీర్తి, సుధాకర్, లంకె నారాయణప్రసాద్ ,గోపు సత్యనారాయణ ,బత్తిన దాస్ ,ఇలియాస్ పాషా ,లంకె శేషగిరి ,కుంచె నాని ,పీవీ ఫణి కుమార్ , వసంత కుమారి ,పాలపర్తి పద్మజ ,కరెడ్ల సుశీల ,గుమ్మడి విద్య సాగర్ , గోకుల్ శివ ,యార్లగడ్డ సీతారామయ్య ,సలీం ,శివకోటి రాజేంద్ర ప్రసాద్ ,లంకె హరి ,చిట్టూరి యువరాజు , తదితరులు పాల్గొన్నారు

చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం దుర్మార్గం : టిడిపి

ప్రజాశక్తి-నందిగామ : అనపర్తిలో తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనను పోలీసులు అడ్డుకోవడం నిజంగా దుర్మార్గపు చర్య అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరస్వామి తెలిపారు. మండలంలోని కేతవీరుని గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుత నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడుకి రోజురోజుకీ వస్తున్న ప్రజాదరణ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కి పాదయాత్ర లభిస్తున్న అపూర్వ స్పందనను చూసి వైసిపి పార్టీ శ్రేణులకు మింగుడు పడడం లేదన్నారు. తాడేపల్లి రాజప్రసాదంలో తిరుగుతున్న జగన్మోహన్ రెడ్డికి రోజు రోజుకి చావో రేవో అన్నట్లుగా ఉందన్నారు. ప్రజా సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, అన్ని వర్గాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ డైరెక్టర్ నెలకుదుటి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు వివిధ హెూదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-నాగాయలంక : నాగాయలంక మండలం ఎదురుమొండి దీవుల్లోని జింకపాలెం రామాలయం నిర్మాణానికి అవనిగడ్డ శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యాంకిషోర్ నాయుడు రూ.పది వేలు విరాళం అందచేశారు. దాతలు, భక్తులు ఈ రామాలయం నిర్మాణానికి విరివిగా విరాళాలు అందచేయాలని శ్యాంకిషోర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రేమాల శ్రీనివాసరావు, విశ్వనాధపల్లి శ్రీనివాసరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు విశ్వనాధపల్లి వీర్రాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు







పుస్తక మహోత్సవం ముగింపు సభలో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు, పుస్తకాలను అందజేస్తున్న రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నాగమణి

ముగిసిన పుస్తక పండుగ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: గత పదకొండు రోజులుగా పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జరుగుతున్న పుస్తక మహోత్సవం ఆదివారం సాయంత్రంతో ముగిసింది. చివరి రోజు ఆదివారం రాత్రి 10 గంటల వరకు సందర్శకులు పుస్తక మహోత్సవ్‌కు వస్తూనే ఉన్నారు. ఈ నెల 9వ తేదీన ప్రారంభమైన పుస్తక మహోత్సవ్ 19వ తేదీ వరకు కొనసాగింది. ఈ మహోత్సవ్ ఎంతో మంది పుస్తక ప్రియులను ఆకట్టుకుంది. ముఖ్యంగా కళాశాల విద్యార్థులు, యువత, పోటీ పరీక్షలకు హాజరయ్యే వారి కోసం ఎన్నో పుస్తకాలు వివిధ పబ్లిషింగ్ సంస్థలు మహోత్సవ్‌లో ఏర్పాటు చేయడంతో పాటు వాటిని ఎక్కువ మంది కొనుగోలు చేశారు. అలాగే మహోత్సవ్‌లో ఏర్పాటు చేసిన గొల్లపూడి మారుతీరావు సాహిత్య వేదికపై వివిధ సాహిత్య కార్యక్రమాలు, పుస్తకావిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ప్రతిభా వేదికపై పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు చివరి రోజున బహుమతులను అందజేశారు.

జాషువా కవిత్వదర్శిని పుస్తకం అంకితం

జాషువా కవిత్వంలో విలువలు, సాహిత్య సంపద ఉంటాయని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న పుస్తక మహోత్సవ్‌లో భాగంగా గొల్లపూడి మారుతీరావు సాహిత్య వేదికపై ఆదివారం సాయంత్రం జాషువా కవిత్వదర్శిని పుస్తకాన్ని మాణిక్యవరప్రసాద్ అంకితం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధమాన పరిస్థితులలోనూ భవిష్యత్ పరిణామాలు ఎలా ఉండాలో అలాంటి పూర్తి సామర్థ్యం జాషువా కవిత్వానికి ఉందన్నారు. చాలా సరళమైన సాహిత్యాన్ని సంగీతంతో మేళవించి రాయగల సామర్థ్యం ఉన్న కవి జాషువా అన్నారు. సమాజంలో రుగ్మతలు ఎత్తి చూపి పరిష్కార మార్గాలను అన్వేషించే వ్యక్తి అన్నారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ సమకాలీన సమాజాన్ని పద్యం రూపంలో తీసుకువచ్చిన గొప్ప కవి జాషువా అన్నారు ఎవరికైనా అర్థమయ్యే సరళీకృతంలో తన భావుకతను కవిత్వం ద్వారా వివరించారన్నారు. కుల వివక్ష, అసమానతలను రుపుమాపే మానవతా ప్రబోదం, జాతీయతాభావాలను తన కవిత్వం ద్వారా చాటారన్నారు. అనంతరం తాను రచించిన జాషువా కవిత్వ దర్శిని పుస్తకాన్ని అంకితమిచ్చారు. ఈ కార్యక్రమంలో అనువాదకులు వెన్నా వల్లభరావు, బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శిలు మనోహర్‌నాయుడు, కె.లక్ష్మయ్య పాల్గొన్నారు.



జాషువా కవిత్వదర్శిని పుస్తకం ఆవిష్కరణ



మాట్లాడుతున్న
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ







కెనాల్ రోడ్డులో రథోత్సవం

విజయవాడ కెనాల్ రోడ్డులో ఆదివారం సాయంత్రం శ్రీ గంగా పార్వతి సమేత మల్లేశ్వర స్వామివార్ల రథోత్సవం జరిగింది. రథోత్సవంలో కళ్లు మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులు, ప్రత్యేక బృందాలతో కోలాట నృత్యాలు, బేతళ డప్పు వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కెనాల్ రోడ్డు రథం సెంటర్ నుండి ప్రారంభమైన రథోత్సవం శ్రీ గణపతి దేవస్థానం వరకూ తిరిగి యథాస్థానానికి చేరుకుంది.











